

# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 4 | మే | 2024 | పేజీలు : 5


# పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 3, ప్రజాజ్యోతి:**

04-05-2024 నుండి 06-05-2024 వరకు పోస్టల్ బ్యాలెట్ హక్కును ఎలక్షన్ డ్యూటీ లో ఉన్న ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైతే పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసి ఉన్నారో వారు నియోజకవర్గ కేంద్రాల లో ఏర్పాటుచేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ నందు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య మొత్తం 4696 అని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ హక్కు వినియోగం కొరకు జిల్లాలో 5 ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. పినపాక (110) అసెంబ్లీ నియోజకవర్గం కి గాను ఇందిరా క్రాంతి పథకం, మణుగూరు తాసిల్దార్ ఆఫీస్ పక్కన, ఇల్లందు (111) నియోజకవర్గాని కి తాసిల్దార్ ఆఫీస్ ఇల్లందు, కొత్తగూడెం (117) కి నియోజకవర్గం రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కొత్తగూడెం, అశ్వరావుపేట (118) నియోజకవర్గం కి అగ్రికల్చర్ కాలేజ్ అశ్వరావుపేట, భద్రాచలం (119) నియోజకవర్గం రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ భద్రాచలం ల నందు ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

## బెల్టు షాప్‌లో మద్యం మత్తులో...

# ఒకరిపై ఒకరి దాడి...?

**కల్తీ మద్యమే కారణమంటున్న స్థానికులు..?**

**కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు....?**





**భద్రాచలం, మే 03, ప్రజా జ్యోతి.**

పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు గల రవి లాడ్జి ముందు ఉన్న బెల్ట్ షాపులో కల్తీ మద్యం సేవించి, తమ విచక్షణని కోల్పోయిన ఇరు వర్గాల మధ్య పెదహ ఎతున ఘర్షణ అరిగినట్లు సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే లోపే బెల్ట్ షాపును మూసివేసి , మద్యం సేవించడానికి వచ్చిన వారిని మరియు గొడవకు దిగిన ఇరు వర్గాల వారిని సంఘటన స్థలం నుంచి పారద్రోలినట్టు సమాచారం. దీనికి తోడు భద్రాచలం ఐటిడిఎ రోడ్డులో ఉన్న కనకదుర్గ వైన్ షాప్ పక్కన నడపబడుతున్న బెల్ట్ షాపులో నిత్యం అర్ధరాత్రి వరకు అమ్మకాలు విచలవిడిగా జరుపుతుండటంతో అక్కడికి వచ్చే యువత ఫుల్ గా మద్య సేవించి ఆ మత్తులో అటువైపు వెళ్లే మహిళను ,సాధరణ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆ కాలనీ వాసులు వాపోతున్నారు. ఇకపోతే రోజు రోజుకి అక్రమ మద్యం, కల్తీ మద్యం, బెల్ట్ షాపులతో అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో జరుగుతున్న వివాదాలు, గొడవలు, అనేక ఆసాంఘిక కార్యక్రమాలకు కారణమైన సిండికేట్ వ్యాపారస్తులను నిరోధించడం చేతకాని అధికార యంత్రాంగం ఉండి ఏం లాభం అని తీవ్రంగా విమర్శిస్తున్న స్థానికులు.

## యధేచ్ఛగా...

# డీజీల్ మాయం...!

**-లారీలలో నుంచి డీజిల్ మాయం చేస్తున్న డ్రైవర్లు**

**-నష్టపోతున్న లారీ యజమానులు**



**టేకులపల్లి, మే 3, ప్రజాజ్యోతి:**

లారీ డ్రైవర్ల చేతివాటానికి యజమానులు బలైపోతున్నారు. లారీ యజమానులు డ్రైవర్లు అడిగిన విధంగా వాహనాలలో డిజిల్ కొట్టిస్తున్నప్పటికీ డ్రైవర్ల కక్కుర్తి వల్ల ఎంతో నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. మండలం బొమ్మనపల్లి గ్రామంలో విచ్చలవిడిగా పట్టపగలే యాష్ ట్యాంకర్ల నుండి క్యాన్ల ద్వారా డీజిల్ తీస్తూ రోడ్ల వెంబడి ఉన్న దుకాణాలలో లారీ డ్రైవర్లు అమ్ముకోవడం విశేషం. ఈ విధంగా డీజిల్ తీసి అమ్ముతుంటే లారీ ఓనర్ల పరిస్థితి అయోమయంగా మారుతుందని సదరు లారీ ఓనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి లారీ కిస్తీలు కడుతున్న ఏదో ఒక రంగం నుంచి పైకి వద్దామని ఆలోచించి వ్యాపారం చేస్తున్న కానీ లారీ డ్రైవర్ల చేతివాటం వల్ల రూ. లక్షల్లో నష్టపోతున్నారు. డ్రైవర్లను నమ్మితే యజమానులను ఇంతలా మోసం చేస్తే లారీ ఓనర్లు ఎలా బతకాలని పలువురు లారీలు ఓనర్లు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా డ్రైవర్లు ఇలా డీజిల్ మాయం చేస్తున్న డ్రైవర్లపై పోలీస్ శాఖ జర దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లారీ యజమానులు కోరుతున్నారు.

# ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు పరిశీలించిన ఐటిడిఏ పిఓ





2లో

## వడదెబ్బకు వ్యక్తి మృతి



**ఇల్లందు, మే 3, ప్రజాజ్యోతి:**

ఇల్లందు పట్టణానికి చెందిన ఫెర్టిలైజర్ షాపు యజమాని కాటేపల్లి శ్రీనివాస్ (49) వడదెబ్బ తగిలి మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. ఫెర్టిలైజర్ షాప్ కు సంబంధించిన డబ్బుల కోసం రైతుల వద్దకు వెళ్లి ఇంటికి వచ్చాడు. కొంత అస్వస్థ ఉందని కుటుంబసభ్యులకు తెలపడంతో వారు హుటాహుటిన ఓ ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లారు. వైద్యుడు పరిశీలించి ఖమ్మం తీసుకెళ్లమని సూచించడంతో ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహిస్తున్న క్రమంలో మృతి చెందాడు. కాటేపల్లి శ్రీనివాస్ మృతదేహాన్ని బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, పలువురు బి ఆర్ ఎస్ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో మాలోత్ కవిత గెలుపుకు కృషి చేయాలి..

### హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం...

### బూత్ కమిటీ ఇన్చార్జిల సమావేశంలో రేగా కాంతారావు

**భద్రాచలం, మే 03, ప్రజా జ్యోతి.**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీ ఇన్చార్జిల సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కవిత గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ సుభిక్షంగా ఉందని తెలంగాణ హక్కులు తెలంగాణ అస్తిత్వం కాపాడాలంటే పార్లమెంట్లో బిఆర్ఎస్ ఎంపీలు ఉండాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారం కొచ్చి చేతులు ఎత్తేసారని ఆరోపించారు.. మహబూబాద్ పార్లమెంటు అభివృద్ధి జరగాలంటే మాలోత్ కవిత ను గెలిపించాలని పిలుపునిచ్చారు.. ఈ సమావేశంలో




నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ. మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆకోజు సునీల్ కుమార్. పడిసిరి శ్రీనివాస్. ఉడతా రమేష్. రేపాక పూర్ణచంద్రరావు కోలా రాజు కాపుల సూరిబాబు నియోజవర్గ మహిళా నాయకులు వీరబోయిన వెంకట నరసమ్మ సీతా మహాలక్ష్మి మరియు మండల పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు పరిశీలించిన ఐటిడిఏ పిఓ

**బూర్గంపహాడ్, మే 3, ప్రజాజ్యోతి:**

పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థిని, ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు సమకూరేలా చర్యలు చేపట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. మండలంలోని ఎస్ టి జి హెచ్ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాలల్లోని తరగతి గదులలో ఏర్పాటుచేసిన ఫ్యాన్, ట్యూబ్ లైట్లను విద్యార్థులకు సమకూర్చిన మంచాలను, అలాగే పాఠశాలల్లో డార్మెటరీ, డైనింగ్ హాల్, పాఠశాల ఆవరణ మరియు టాయిలెట్లు, బాత్రూంలను మరియు పాఠశాల సీలింగును ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభించే నాటికి అనగా జూన్ 12 కంటే వారం రోజులు ముందే పాఠశాలలో ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని, విద్యార్థినీ వేసవి సెలవులలో వారి ఊర్లకు వెళ్లి అక్కడి వాతావరణానికి అలవాటు పడిపోయి తిరిగి పాఠశాలలు తెరవగానే పాఠశాలలకు వచ్చేనాటికి ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలు సర్వ సుందరంగా తీర్చిదిద్దాలని, పిల్లలకు ఇంటిని మరిపించేలా ఏర్పాట్లు చేయాలని, విద్యార్థినిలు కింద పడుకోకుండా అందరికీ మంచాలు సమకూర్చాలని ,అదేవిధంగా టాయిలెట్లు, బాత్రూంలు, మైనర్ రిపేర్లు చేయించి శుభ్రంగా ఉండేలా చూడాలని,విద్యార్థులకు మంచినీరు అందించడానికి బోర్లు గాని, మంచినీటి పంపులు కానీ, రిపేర్లు ఉంటే త్వరితగతిన చేయించాలని, పిల్లలు భోజనాలు చేసిన తర్వాత ప్లేట్లు కడుక్కోవడానికి ఏర్పాటు చేసిన ట్యాంకును పరిశీలించి, ట్యాంక్ చుట్టూ మురికి నీరు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండాలని అలాగే పాఠశాలల్లో విద్యార్థిని లకు సమకూర్చిన డబుల్ కాట్ మంచాలు కట్ చేయించి ప్రతి విద్యార్థి మంచాల మీదే పడుకునేలా ఏర్పాట్లు చేయాలని, స్పెషల్ ఆఫీసర్ అయిన డి టి ఆర్ వో ఎఫ్ ఆర్ శ్రీనివాస్ కు ఆదేశించారు. అలాగే పాఠశాల ప్రహరీ గోడ, పాఠశాల తరగతి గదులలో తప్పనిసరిగా వైట్ వాష్ చేయించాలని, ప్రతి తరగతి గదిలో తప్పనిసరిగా ట్యూబ్ లైట్లు ఫ్యాన్లు అమర్చాలని నాలుగు బెడ్లకు కలిపి తప్పనిసరిగా ఫ్యాన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పాఠశాల ఆవరణ చుట్టు సైడ్ కాలువలు ఏమైనా ఉంటే రిపేర్లు చేయించాలని, మురికి నీరు ఆగకుండా బయటికి పోయే ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం వేసవిలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున, పాఠశాలలు అపరిశుభ్రంగా ఉంచకుండా ప్రతిరోజు శుభ్రం చేయించాలని, అందుకు తప్పనిసరిగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలకు సంబంధించిన మైనర్ రిపేర్లు మాత్రం పనులు ప్రారంభించాలని, పనులను హెచ్ఎం స్థానికంగా ఉండి నాసిరకంగా పనులు కాకుండా నాణ్యతగా ఉండేటట్టు చేయించుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాలల్లోని టాయిలెట్లు, బాత్రూంలు, ట్యాంకులు, విద్యార్థినిలు ప్లేట్లు మరియు బట్టలు ఉతకడానికి ఏర్పాటుచేసిన పంపులు పరిశీలించి, విద్యార్థినిల కొరకు తప్పనిసరిగా బట్టలు ఉతుక్కోవడానికి దోబీ ఘాట్ నిర్మించాలని, పాఠశాల ఆవరణ ముందు ఖాళీగా ఉన్న ప్రదేశంలో స్టాఫ్ కొరకు రెస్ట్ రూమ్ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని స్పెషల్ ఆఫీసర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల మరియు వసతిగృహం హెచ్ఎం పద్మావతి, ఉపాధ్యాయుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయండి

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ, మే 03, ప్రజాజ్యోతి:**



తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 4 తేదీన కొత్తగూడెంలో జరిపే బహిరంగ సభను జయప్రదం చేయాలని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల శాసనసభ్యులు, రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ అభ్యర్థులు పాల్గొనున్నారని, కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, కోండం వెంకన్న, జడ్పీటీసీ సభ్యులు బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, అయిత గంగాధర్, ఎస్విఆర్కె ఆచార్యులు, పైడిపల్లి మనోహర్, అడ్వకేట్ శివారెడ్డి, చింతా నాగరాజు, చాంద్ పాషా, కందుకూరి రాము, దారా చిరంజీవి, పాబోలు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత నేపథ్యంలో జాగ్రత్తలు అవసరం : జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 03, ప్రజాజ్యోతి:**



జిల్లా లో తీవ్రమైన ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల సమయంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు . ఈ మేరకు కలెక్టర్ జిల్లా ప్రజలకు ప్రత్యేకంగా సూచనలు చేశారు. దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలని పేర్కొన్నారు. దాహం వేసేంతవరకు వేచిచూడడం మంచి సూచిక కాదని తెలిపారు. పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలి వెళ్లవద్దనీ, వాహనం లోపల ఉష్ణోగ్రత ప్రమాదకరంగా మారవచ్చని హెచ్చరించారు. బయటకు వెళ్లేప్పుడు తాగునీటిని వెంట తీసుకెళ్లాలి. ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్)ను వినియోగించాలని, నిమ్మరసం, మజ్జిగ, లస్సీ వంటి ఇంట్లో తయారుచేసిన పానీ- యాలు, ఉప్పు కలిపిన పండ్ల రసాలను తీసుకోవాలి అని ఆమె తెలిపారు . అధిక నీటి కంటెంట్ ఉన్న సీజనల్ పండ్లు, కూరగాయలను తినాలి. సన్నని వదులుగా ఉండే కాటన్ వస్త్రాలను ధరించడం మంచిది అని, గొడుగు, టోపీ, టవల్ వంటి ఇతర సాంప్రదాయ పద్ధతుల్లో తలను ఎండ వేడి నుంచి రక్షించుకోవాలి. అత్యవసరమైతే తప్ప ఉదయం 11 గంటల నుండి 4 గంటల వరకు బయటకు రావద్దు అని కలెక్టర్ తెలిపారు. బయటకు వచ్చిన తగినన్ని జాగ్రత్తలు అవసరమని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు.

## మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి : ఎంపీపీ మడి సరస్వతి

**పాల్వంచ, మే 03, ప్రజాజ్యోతి:**



వేసవి రీత్యా గ్రామాలలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీపీ మడి సరస్వతి సూచించారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 20వ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..ఎలక్షన్ కోడ్ దృష్ట్యా పెద్ద మొత్తంలో అధికారులు హాజరు కాక పోవడంతో ఎలక్షన్ కోడ్ తర్వాత ప్రత్యేక సమావేశం నిర్వహించాలని సూచించారు. ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ పరిధి సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, ఎంపీటీసీలు ఉషారాణి, ఉంద్రాతి రవి, బుక్య శంకర్, అజ్మీర నేజి, నాగమణి, కో ఆప్షన్ మెంబర్ ఇజాజ్, ఎంపీఓ బొగ్గ నారాయణ, ఏపీవో పోరండ్ల రంగా, ఐకేపీ ఏపీఎం రాంబాబు, ఏఈలు నీలావతి, సరస్వతి, ఊర్మిళ, మంగు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం తథ్యం

### - ఇంటింటి ఎన్నికల ప్రచారంలో బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**పాల్వంచ, మే 03, ప్రజాజ్యోతి:**



ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఈసారి బీజేపీ అభ్యర్థి తాంద్ర వినోద్ రావు విజయం తద్యమని ఆ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాల్వంచ మండల పరిధిలోని నాగారంలో ఖమ్మం పార్లమెంటు బీజేపీ అభ్యర్థిగా తాంద్ర వినోద్ రావుని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఓటరును కలుసుకొని నరేంద్రమోదీని ప్రధానమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని, మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం కోసం హామీలను ఇస్తూ మరో సారి తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నారని, కానీ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు, మండల నాయకులు నాగేశ్వరరావు, రవి, భాను, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు భూక్య రవి నాయక్, గంధం నాగేంద్ర ప్రసాద్, గంగపూరి దుర్గాప్రసాద్, వల్లపు మురళి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి మోసం చేయడమే కాంగ్రెస్ నైజం

- అధికారం ఉందని అహంకారం పోకండి...మెడలు వంచి పనిచేపిస్తాం
- కాంగ్రెస్ దృష్టిలో బీసీలు ఓటర్ లే పాలకులు కాదు
- బీసీలను మంత్రులుగా, ఎమ్మెల్సీలుగా, ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ దే
- కెసిఆర్ ప్రచారానికి రాకుండా ఆపేందుకు బిజెపి, కాంగ్రెస్ కుట్ర... రాజ్యసభ సభ్యులు వద్దిరాజు, బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి నామా
- నామా నాగేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలి.. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా, తాటి







**అశ్వారావుపేట, మే03, ప్రజాజ్యోతి:** నమ్మించి మోసం చేయడమే కాంగ్రెస్ నైజమని అధికారం ఉందని అహంకారం పోతే మీ మెడలో వంచి పనులు చేయించే బాధ్యత ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రస్తుత ఎంపీ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో నామ నాగేశ్వరరావు గెలుపును ఆకాంక్షిస్తూ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని మోసపోయామని ప్రజలు బాధపడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించిన హస్తం పార్టీకి బుద్ధి చెప్పే సమయం ఇదేనన్నారు. బీఆర్ఎస్ హయాంలో పథకాలు అందని ఇల్లు ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. అన్ని వర్గాలకు సంక్షేమ ,అభివృద్ధిని అందించిన చరిత్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను కేవలం ఓటర్లుగానే చూస్తుందని వారిని మంత్రులుగా, ఎమ్మెల్సీలుగా, ఎంపీలుగా ,ఎమ్మెల్యేగా చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రచారానికి వస్తున్న కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజలు నిలదీయాలన్నారు. కెసిఆర్ ప్రచారానికి రాకుండా ఆపేందుకు బిజెపి కాంగ్రెస్ కలిసి కుట్ర పన్నాయని ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతుంటే వారిలో ఓటమి భయం





కనబడుతుందన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ 25 సంవత్సరాలుగా ప్రజా సేవ చేస్తున్న నామా నాగేశ్వరరావుని అత్యధిక మెజారిటీతో గెలిపించి కేసిఆర్ కి కానుకగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, ఎంపీపీ జల్లిపల్లి శ్రీ రామమూర్తి ,జడ్పిటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, పార్టీ జిల్లాఅధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, వగ్గేల పూజ ,వైస్ ఎంపీపీ ఫణీంద్ర, మందపాటి రాజమోహన్ రెడ్డి, తాడేపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత తో కాంగ్రెస్ ను గెలిపిద్దాం

- మోడీ నిరంకుశ పాలకు చరమగీతం పాడుదాం
- ఎమ్మెల్యే సాంబశివరావు





**పాల్వంచ, మే 3, ప్రజాజ్యోతి:** స్థానిక కొత్తగూడెంలోని శేషగిరి భవన్ నందు అఖిలపక్షం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు మాట్లాడుతూ . దేశంలో మోడీ నిరంకుశ పాలను వ్యతిరేకంగా జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. నియోజకవర్గంలోనీ ఎన్ఎండిసి లాంటి మూత పడిన పరిశ్రమలను పునరుద్ధరింప చేయాలని పాలవంచ కేటీపీఎస్ నందు ఎనిమిది వందల మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలని నియోజక వర్గంలోని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తారని చెప్పారు.రేపు ప్రకాశం స్టేడియం నందు జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా, జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, చలిగంటి శ్రీనివాసరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, చారి, బోయిన విజయ్, గిద్దాడ నగేష్,కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ, నాగ సీతారాములు, జేబీఎస్ చౌదరి, తూము చౌదరి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, సిపిఎం నాయ కులు అన్నవరపు సత్యనారాయణ, రమేష్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ డైవర్షన్ : డీఎస్పీ రెహమాన్

**కొత్తగూడెం క్రైమ్, మే 3, ప్రజాజ్యోతి:** పాల్వంచ వైపు నుండి కొత్తగూడెం మీదుగా విజయవాడ వైపుగా వెళ్ళు వాహనాలు ఓల్డ్ డిపో రోడ్డు నుండి భజన మందిర్ రోడ్డు మీదుగా సింగరేణి హెడ్ ఆఫీస్ నుండి రామవరం వైపుగా మళ్ళింపు .భద్రాచలం,పాల్వంచ నుండి ఖమ్మం వెళ్ళు వాహనాలు ఇల్లందు క్రాస్ రోడ్డు నుండి టేకులపల్లి, ఇల్లందు మీదుగా ఖమ్మం వైపు మళ్ళింపు. ఖమ్మం నుండి కొత్తగూడెం మీదుగా పాల్వంచ వైపు వెళ్ళు వాహనాలు విద్యానగర్ బైపాస్ రోడ్డు నుండి సింగరేణి హెడ్ ఆఫీస్,మెయిన్ హాస్పిటల్,భజన మందిర్ రోడ్డు,ఓల్డ్ డిపో రోడ్డు నుండి మొర్రేడు వాగు బ్రిడ్జ్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్డు నుండి పాల్వంచ వైపు మళ్ళింపు.విజయవాడ వైపు నుండి వచ్చు వాహనాలు సింగరేణి హెడ్ ఆఫీస్,భజనమందిర్ రోడ్డు మీదుగా ఓల్డ్ డిపో రోడ్డు నుండి మొర్రేడు వాగు బ్రిడ్జ్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్డు నకు మళ్లించడం జరుగుతుందన్నారు. సామాన్య ప్రజలకు,వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా కొత్తగూడెం పట్టణ మరియు ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న ట్రాఫిక్ డైవర్షన్ ను ప్రలందరూ గమనించి పోలీసు వారికి సహకరించాలని కోరారు.

# బ్యాలెట్ యూనిట్ల రాండమైజేషన్ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల



**కొత్తగూడెం మే 3, ప్రజాజ్యోతి:** కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో జిల్లాకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్ ల రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శుక్రవారం జిల్లాకు కేటాయించిన 1931 బ్యాలెట్ యూనిట్లు కురాజకీయ పార్టీ నాయకులసమక్షంలో రాండమైజేషన్ పూర్తి చేశామని ఆమె తెలిపారు. పినపాక (110) నియోజకవర్గం కి 312, ఇల్లందు (111) నియోజకవర్గ కు 302, కొత్తగూడెం (117) నియోజకవర్గం కు 632, అశ్వారావుపేట(118) నియోజకవర్గం కు 460, భద్రాచలం(119) నియోజకవర్గం కు 225 బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య,ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్, కాంగ్రెస్ పార్టీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, భారతీయ జనతా పార్టీ నుంచి నోముల రమేష్, ఆప్ పార్టీ నుంచి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రైతు మృతి



**ములకలపల్లి, మే 03, ప్రజాజ్యోతి:** అనుకోకుండా శుక్రవారం సాయంత్రం ఆకాలంగా ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి రైతాంగం కకావికాలం అయ్యింది. ఊహించని విధంగా భారీ ఈదురుగాలులతో కురిసిన వర్షానికి మండలంలో కోసి కల్లాలలో ఆరబోసిన యాసంగి ధాన్యం తడిసి ముద్దయ్యాయి. ఈదురు గాలులకు మామిడి కాయలు నెలరాలి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. పూసుగూడెంలో రైతుల ధాన్యం పోగేస్తుండగా పిడుగు పడటంతో శివరాం అనే రైతు అక్కడికక్కడే మృతి చెందగా, మరో పదిమంది రైతులు పిడుగుపాటుకు గురై ఆసుపత్రి పాలయ్యారు. బారి ఈదురుగాలులకు రేకుల ఇండ్లు నేలకొరిగాయి. పాల్వంచ దమ్మపేట ప్రధాన రహదారి వెంట భారీ వృక్షలు నేలకొరిగాయి. అనుకోకుండా బారి వర్షానికి రైతాంగం కకావికాలం అయ్యినట్లు అయ్యింది.

# సరోజినీ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాయం





**బూర్గంపహాడ్, మే 3, ప్రజాజ్యోతి:** బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామం నందు మేడగం రామిరెడ్డి సతీమణి సరోజినీ మరణించిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన పినపాక నియోజలవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడపలో మండల వాసి మృతి



**ములకలపల్లి, మే 03, ప్రజాజ్యోతి:** పులివెందుల లో మార్చి నెలలో జరిగిన విద్యుత్తు ప్రమాదంలో మండలానికి చెందిన సాగర్ మృతి చెందగా, గాయపడిన జగన్నాధపురానికి చెందిన రెండో యువకుడు ఈసం లక్ష్మణ్ (25)నెల రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం కడపలో మృతి చెందాడు.

## ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపు ఖాయం : పొనిశెట్టి

– పాల్వంచలో బీజేపీ ఇంటింటి ఎన్నికల ప్రచారం



**పాల్వంచ, మే 03, ప్రజాజ్యోతి:**

ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపు ఖాయమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపు కోరుతూ శుక్రవారం పాల్వంచ పట్టణ పరిధి ప్రశాంత్ నగర్ కాలనీ (37 పోలింగ్ బూత్) లో ఆ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం పోలింగ్ బూత్ అధ్యక్షుడు, పట్టణ కార్యదర్శి మడిపల్లి కనకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పొనిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని పోలింగ్ బూత్ కమిటీ, ముఖ్య నాయకులతో కలసి ప్రశాంత్ నగర్ కాలనీలో ఇంటి ఇంటికి ప్రచారం చేసి కరపత్రాలు పంచుతూ వాల్ స్టికర్లు అతికించి కాలనీ అంత విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాటాడుతూ..కేంద్రంలో మూడోవ సారి మోదీ ప్రధాన మంత్రి కావడం కోసం ఈ దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ దేశ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కూడా ఈ ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టాలని కోరుకుంటున్నారన్నారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఈ పార్లమెంట్ లోని ఏ గ్రామం వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఖచ్చితంగా ఈసారి ఖమ్మం పార్లమెంట్ స్థానం నుండి బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం ఖాయమని అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న వ్యక్తి మంచి పారిశ్రామికవేత్త, సమాజ సేవకుడు, స్థానికుడు అయిన వినోద్ రావు కు ప్రజల మద్దతు చూసి ప్రతి పక్షాలు కూడా ఆశ్చర్యానికి లోనువుతున్నారని అన్నారు. ప్రజల స్పందన చూస్తే బీజేపీ గెలుపు సునాయాసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, గంధమల్ల కిరణ్ గౌడ్, మహిళ మోర్చ పట్టణ అధ్యక్షురాలు నందిగం వెంకటరమణ, మాలోత్ ప్రశాంత్ నాయక్, రాంబాబు, విజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటకు రావొద్దు

– పి హెచ్ సి డాక్టర్ వెంకటేశ్వర్లు

**జూలూరుపాడు, మే 3, ప్రజాజ్యోతి**



ఎండలు భగమంటున్నాయని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటకు రావద్దని జూలూరుపాడు పి హెచ్ సి డాక్టర్ వెంకటేశ్వర్లు రావొద్దని పేర్కొన్నారు. జూలూరుపాడు మండలంలో ఉన్న గ్రామాలలో ఎండాకాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉదయం 9 నుండి ఎండ వివరీతంగా ఉంటుందని అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటికీ రావద్దని సూచించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తమ స్వగృహాలలోనే ఉండి సరైన జాగ్రతలు తీసుకొని చల్లధనంలో ఉండడానికి జాగ్రత్త పడాలని సూచించారు. కూలర్, ఫ్యాన్లు వాడుకుంటూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఎండసమయంలో నీళ్ళు తాగుతూ ఉండాలి, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో బయటికి వెళ్లాలనుకుంటే వెంబడి నీళ్ళు పట్టుకుని వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా కొబ్బరినీళ్లు, నిమ్మరసం , మజ్జిగ తప్పసరిగా వాడాలని సూచించారు. బయటికి వెళ్లాలంటే కాటన్ తెల్ల దుస్తులు మాత్రమే వాలాలని పేర్కొన్నారు. ఎవరైనా సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చినట్లయితే పూర్తిస్థాయిలో వైద్యం అందిస్తానుని తెలిపారు. బయటి ప్రదేశాలకు వెళ్లేవారు తప్పనిసరిగా తలకు తెల్లని టోపీ ధరించాలని పలు సూచనలు చేశారు.

# ప్రారంభమైన హోమ్ ఓటింగ్

- 36 మంది ఓటు హక్కు వినియోగం
- ఐదు ప్రత్యేక టీంలు ఏర్పాటు



**బూర్గంపహాడ్, మే 3,ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్రం ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు 16–మహబూబాబాద్ ఎస్ టి పిసి పరిధిలోని 110–పినపాక ఎస్ టి అసెంబ్లీ సెగ్మెంట్లో దివ్యాంగులు మరియు 85 సంవత్సరంల పైబడిన వారి కోసం హోమ్ ఓటింగ్ సంబంధిత అధికారులు ప్రారంభించడం జరిగిందని 110–పినపాక ఎస్టి పాల్గొన్నారు) అసెంబ్లీ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి/ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు శుక్రవారం నాడు బూర్గంపాడు మండలంలోని సోంపల్లి ,రెడ్డిగూడెం గ్రామాలలో తాసిల్దార్ మరియు ఆర్ఐ, ఓటింగ్ బృందాలతో హోమ్ ఓటింగ్ నిర్వహణ ప్రారంభమైన హెూం ఓటింగ్ ప్రక్రియను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు–2024 లో భాగంగా ఎన్నికల సంఘం మరియు ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ వారి ఆదేశానుసారం పినపాక అసెంబ్లీ సెగ్మెంట్ లోని ఏడు మండ లాల్లో 45 మంది 80 సంవత్సరాల పైబడిన వారు 78 మంది దివ్యాం గులు హెూం ఓటింగ్ కొరకు దర ఖాస్తు చేసుకున్నారని ఆయన అన్నారు. దానికి సంబంధించిన ఉత్త ర్వులు, రూట్ మ్యాప్ లు జారీ చేయ డం జరిగిందని అట్టి రూట్ మ్యాప్ లు పోలింగ్ సిబ్బంది మరియు ఓటింగ్లో పాల్గొనే ఓటర్ల వివరాలు సంబంధిత పార్టీలు పోటీ చేసే అభ్యర్థులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. హెూమ్ వోటింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం 8 మే నాటికి పూర్తి చేయాలని, హెూం ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్, ఓట్ల వివరాలు, పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేసి వయోవృద్ధులు, దివ్యాంగుల ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల సమక్షంలో తప్పనిసరిగా హెూమ్ ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. హెూమ్ ఓటింగ్ ప్రక్రియకు నియమించబడ్డ సిబ్బంది తప్పనిసరిగా ఓటర్ జాబితాలో సంబంధిత వయోవృద్ధుల పేర్లు మరియు దివ్యాంగుల పేరు పోలింగ్ స్టేషన్ ఏ పరిధిలో ఉన్నది తప్పకుండా పరిశీలించిన తర్వాతనే ఆ వ్యక్తి యొక్క ఓటు నమోదు చేయాలని, ప్రతిదీ ఫోటో మరియు వీడియో కవరేజీ తప్పనిసరిగా చిత్రీకరణ చేయాలని, సంబంధిత తహసిల్దారు హెూమ్ ఓటింగ్ బృందాలకు ఎన్నికల నిబంధనలు తెలియజేసి, ఏ గ్రామంలో వయోవృద్ధులు, దివ్యాంగులు ఉన్నారో తెలుసుకొని, తప్పనిసరిగా ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఏ ఒక్క ఓటరును మిస్ చేయకూడదని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వారి యొక్క విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు తాసిల్దార్ ముజాహిద్ , ఆర్ ఐ మరియు గజిటెడ్ అధికారులు పిఓలు ఓటింగ్ బృందం తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- బిఆర్ఎస్ పార్టీ లేళ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ వలసలు





**జూలూరుపాడు, మే 3, ప్రజాజ్యోతి**

ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం జూలూరుపాడు మండల పరిధిలోని వెంగన్నపాలెం ఎంపీటీసీ గృహములో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. తనను గెలిపించి ఉన్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనుకున్నా విధంగానే బిఆర్ఎస్ ను బొంద పెట్టామని ఇప్పుడు బిజెపి అంతుచూడాల్సిన అవసరం ఉందని అన్నారు. మనం తెచ్చుకున్న ఇందిరమ్మ రాజ్యం లో ఇక అభివృద్ధే చేసుకుంటామని అన్నారు .ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకుంటామని ,పోడు భూముల్లో బోర్లు కూడా వేయించుకుంటామని అన్నారు. ఈనెల 4వ తారీఖు కొత్తగూడెంలో జరిగే ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయాల్సిందిగా కార్యకర్తలను కోరారు. అందులో భాగంగానే మండలం నుండి సుమారు 4వేల మందిని సభకు తరలించాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని ముఖ్యమంత్రి సభను సక్సెస్ చేయాలని సూచించారు. ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి ని గెలుపుకు ప్రతివారు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకు లు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణ లు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకు ముందు బీఆర్ఎస్ పార్టీకు చెందిన 3 00 కుటుంబాలు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బోర్ర రాజశేఖర్ , వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, యువజన నాయకులు లేళ్ల గోపాలరెడ్డి , జూలూరుపాడు మండల అన్ని గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను పరామర్శించిన మంత్రి తుమ్మల



**టేకులపల్లి, మే 3, ప్రజాజ్యోతి:**

ఇల్లందు ఎమ్మెల్యే గోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య మృతి చెందడంతో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారు స్వగృహనికి వెళ్లి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గప్రసాద్, నాయకులు సాదు రమేష్ రెడ్డి, తుపాకుల ఎలగొండ స్వామి, పుచ్చకాయల వీరభద్రం, స్థానిక నేతలు పాల్గొన్నారు.



# పార్లమెంట్‌లో కొట్లాడే సత్తా బీఆర్ఎస్ ఎంపీలకే ఉంది

**- హామీలపై కాంగ్రెస్‌ను నిలదీయండి**

**- నామ నాగేశ్వరరావు**



*పాల్వంచ, మే 03, ప్రజాజ్యోతి:*

ఖమ్మం పార్లమెంట్ సీటును బీఆర్ఎస్ గెల్చుకోబోతుందని ఆ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెంలో శుక్రవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో నామ మాట్లాడారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు ఓటు అడిగే హక్కు లేదన్నారు. చేసిన వాగ్దానాలను అమలు చేయని కాంగ్రెస్ ఏ మొహం పెట్టుకొని ఓటు అడుగుతుందని నిలదీశారు. రైతు భరోసా, తులం బంగారం, పెన్షన్, రూ. 2500 హామీలు ఏమయ్యాయని ఆ పార్టీని ఓటర్లు నిలదీయాలని అన్నారు. జిల్లా, రాష్ట్ర ప్రయోజనాలు నెరవేర్చగల సత్తా, ధైర్యం ఒక్క బీఆర్ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని అన్నారు. రెండు సార్లు దీవించి పార్లమెంట్ కు పంపితే కేంద్రంపై కోట్లాడి ఎంతో అభివృద్ధి చేశానని , మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తాను ఎంపీ కాకముందు జిల్లాలో ఒక్క కిలో మీటర్ జాతీయ రహదారి లేదని, తన కృషి వల్ల రూ 8 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల ను జిల్లాకు తీసుకువచ్చిన ఘనత తనదేనని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా రైతు బిడ్డనైన తనను మీలో ఒకడిగా మీ వాడిగా భావించి ఆశీర్వదించాలని కోరారు. తమ విలువైన ఓటును బీఆర్ఎస్ కారు గుర్తుపై వేసి అభివృద్ధి కి పట్టం గట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, కిలారు నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పల వెంకట రమణ, సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, మండల అధ్యక్షులు పూసల విశ్వనాథము మల్లెల శ్రీరామ్ మూర్తి, మల్లెల రవిచంద్ర, బి ఆర్ ఆర్ ఎస్ వి కొత్త గూడెం నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల మధుచంద్, దాసరి నాగేశ్వ రావు,కాల్వ ప్రకాష్,చందు నాయక్, సింధు తపస్వి, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల,కొత్వాల సత్య నారాయణ , ముత్యాల ప్రవీణ్, ముత్యాల రమణమూర్తి, పరిటాల సుబ్బారావు, భూక్య వీరన్న నవభారత్ ఆనంద్,నామ నవీను, మహేష్, బట్టు సురేష్, జవహర్,రంజిత్,అశోక్, హర్ష, సంతోష్‌రెడ్డి, సత్తి, సర్వేశ్ సరళ ఉమా తెలంగాణ గిరి పాల్గొన్నారు.

# భద్రాచలంలో వడగండ్ల వాన





*భద్రాచలం, మే 3, ప్రజా జ్యోతి*

వారం రోజులుగా భానుడి ప్రతాపంతో బెంబేలెత్తుతున్న భద్రాచలం ప్రజలకు శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా వాతావరణం చల్లబడి, వడగళ్ల వాన కురవడంతో ఉపశమనం లభించింది. ఉదయం నుండి నిప్పులు చెరిగిన బానుడు వల్లన తీవ్ర ఇబ్బందులకు గూరైనా ప్రజలు సాయంత్రం నాలుగు గంటల తర్వాత వాతావరణం ఒక్కసారిగా మాది పోవడం తో ఊపిరి పీల్చుకున్నారు. ఈదురు గాలులకు పట్టణంలో చాలా చోట్ల కరెంటు స్తంభాలు ఒరిగిపోయి,విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వాతావరణం ఒక్కసారిగా మారిపోవడంతో ఫుట్ పాత్ లపై దుకాణాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులు ఇబ్బంది పడ్డారు.

# మైనారిటీ బాలికల గురుకుల కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం




*పాల్వంచ, మే 03, ప్రజాజ్యోతి:*

స్థానిక మైనార్టీ గురుకుల బాలికల కళాశాల యందు ఇంటర్మీడియట్ 2024-2025 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ షేక్. బిపాషా తెలియజేశారు. ఈ కళాశాలలో మొదటి సంవత్సరం ఎం.పీ.సీ, బై.పీ.సీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని, ఈ కళాశాలలో కార్పొరేట్ కళాశాలకు ధీటుగా విద్యను అందించడం జరుగుతుందన్నారు. కళాశాలలో ఉచిత, నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, ప్రతి ఒక్క విద్యార్థిని ప్రత్యేక శ్రద్ధతో కూడిన శిక్షణ తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నీట్, జేఈఈ మెయిన్స్, ఎంసెట్ లకు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ సంవత్సరం పరీక్షా ఫలితాలలో మొదటి సంవత్సరం ఎం.పీ.సీ నందు టి.శ్వేతకు 464/470 రాష్ట్రస్థాయి ర్యాంకుని సాధించారని, సెకండియర్ ఎం.పీ.సీ.లో ఎండి. హీనా కౌసర్ 963/1000, బైపీసీ లో షేక్. ఫరహా 960/1000 అధిక మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఆసక్తి గల తల్లిదండ్రులు అడ్మిషన్ల కోసం తమ పిల్లల పదవ తరగతి మెమో, ఒరిజినల్ కుల, ఆదాయ సర్టిఫికెట్, ఒరిజినల్ ఆధార్ కార్డు తో పాటు, ఐదు పాస్ ఫోటోలతో, కేఎస్పీ రోడ్డు నందు గల తమ కళాశాలలో ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సంప్రదించాలని, ఇతర సమాచారం కొరకు 9581786989, 8919403948 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని మైనారిటీ, నాన్ మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పెద్దమ్మ తల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

*పాల్వంచ, మే 03, ప్రజాజ్యోతి:*

మండల పరిధి కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) నందు శుక్రవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి జి. సుదర్శన్ ఆదేశాల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రోళ్లపాడు ప్రాజెక్టుకు మోక్షం కలిగేనా..?



*టేకులపల్లి, మే 3, ప్రజాజ్యోతి:*

మండలంలోని రోళ్లపాడు ప్రాజెక్టును గత ప్రభుత్వం బిఆర్ఎస్ శంకుస్థాపన చేసి శతాబ్ది కాలం అవుతున్న ఇప్పటివరకు పట్టించుకున్న నాథుడే లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు ఆరోపించారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోళ్లపాడు ప్రాజెక్టు ఇల్లందు నియోజకవర్గానికి నీళ్లు అందించే విధంగా గతంలో శంకుస్థాపన చేసి ఆనాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తర్వాత ఆ ప్రాజెక్టును డిజైన్ చేసుకొని తన నియోజకవర్గమైన పాలేరుకు తీసుకెళ్లాడని విమర్శించారు. ఇల్లందు నియోజకవర్గానికి అన్యాయం జరుగుతున్న అప్పటి, ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడక పోవడం ఏమిటని ప్రశ్నించారు. మరల ఎమ్మెల్యే గా గెలిచిన కోరం కనకయ్య ఈసారైనా ప్రాజెక్టు గురించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అడుగుతారా అనేది అనుమానంగా ఉందన్నారు. 2018లో సీతారామ ప్రాజెక్టు రోళ్లపాడు ప్రాజెక్టుపై ఆందోళన చేసిన, శంకుస్థాపన గురించి నిలదీసిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవు నూరి మధు, టేకులపల్లి మండల కార్యదర్శి అయిన తనతో పాటు మరో 10 మందిపై కేసు నమోదు చేసి అక్రమంగా జైల్ లో నిర్బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పంటలకు సుక్క నీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోళ్లపాడు ప్రాజెక్టు తీసుకువచ్చి రైతుల కాళ్లు కడుగుతామని చెప్పి ప్రగల్బాలు పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రాజెక్టు నిధులను రిలీజ్ చేయించుకొని పరిస్థితుల్లో ఉన్నారని విమర్శించారు. గతంలో రూ. 8 వేల కోట్ల నిధులు సరిపోవడం లేదని, మరల రూ. 13 వేల కోట్లకు పెంచి కనీసం పట్టించుకునే పరిస్థితిలో కూడా లేరని ఆరోపించారు. ఒకపక్క ఓసీల పేరుతో టేకులపల్లి నాశనం చేస్తూ మరొక పక్క రోళ్లపాడు ప్రాజెక్టు నీళ్లు వ్యవసాయానికి అందించకుండా గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. టేకులపల్లి మండల పరిరక్షణకు రోళ్లపాడు ప్రాజెక్టు కట్టే వరకు పోరాటాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇప్పటికైనా రోళ్లపాడు ప్రాజెక్టును పూర్తిచేసి ఇల్లందు నియోజకవర్గానికి నీళ్లు అందించి, రైతాంగాన్ని కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో జోగ సతీష్, నాగరాజు, మోహన్, వెంకటేష్ విష్ణు, శంకర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార రథాన్ని ప్రారంభించిన అన్నే సత్యనారాయణ మూర్తి



*దుమ్ముగూడెం, మే 03, ప్రజాజ్యోతి*

దుమ్ముగూడెం మండల కేంద్రమైన లక్ష్మీనగరం బి ఆర్ ఎస్ మండల కార్యాలయం ఆవరణంలో ప్రచార రథమును పార్టీ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణమూర్తి మరియు రేసు లక్ష్మీ పార్టీ జండాను ఊపి ప్రారంభించారు. పార్టీ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మాహాభూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవిత ఎన్నికల గుర్తు కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని, పార్లమెంట్ లో మన తెలంగాణా హక్కుల కొరకు మన గళం వినిపించే నాయకురాలు శ్రీమతి మాలోతు కవిత అని, ఆమెను మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో మన నియోజకవర్గ నుండి అత్యంత మెజారిటీ ఓట్లు వేసి గెలిపించాలని, గత 10 ఏండ్లలో కె సి ఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, కె సి ఆర్ తెలంగాణకు మొదటి ముఖ్యమంత్రిగా అనేక గ్రామాల లో మౌలిక వసతుల కల్పనకొఅకు ప్రతి 500కుటుంబాలకు ఒక గ్రామపంచాయితిని చేసి, పాలనను ప్రజలవొద్దకు వొచ్చే విధంగా గ్రామాల అభివృద్ధి కి శ్రీకారం చేశారని, కాబట్టి అభివృద్ధి చేసే బి ఆర్ ఎస్ అభ్యర్థి మలోత్ కవిత గెలుపే లక్ష్యం గా ప్రతి ఒక కార్యకర్త ఒకసైనికుడిలా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, పార్టీ అధికార ప్రతినిది జానీపాషా,పార్టీ ఉపధ్యక్షులు తునికి కామేష్, మడకం రామారావు, పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు, గంగరాజు, నాయకులు కొండపల్లి నరేంద్ర, తంత్రంపల్లి వెంకటేశ్వరావు, నోముల రామిరెడ్డి, అనిల్, కిట్టు. శెట్టి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.